
# ఓ సైకిలు కథ



కొండముది లలితాకల్యాణి

"ఒరేయ్! శ్రీపతీ! వంటే!" ఇంట్లో వంచి వచ్చిన అమ్మ పిలుపు వినగానే తన కొచ్చిన కలను మననం చేసుకుంటూ "ఏమిటమ్మా!" అంటూ ముందు గదిలో నుంచే అడిగాడు.

"ఏమంది కొంచెం ఇలా రా!" బిగ్గరగా పిలిచింది అరుంధతి. "వస్తున్నా! వస్తున్నా!" అంటూనే వివిధ భారతిలో మరో రెండు పాటలు విని తీరిగ్గా "ఎందుకూ!" అన్నాడు నెమ్మదిగా.

"సెంటరుదాకా వెళ్ళి కూరలు తెచ్చి పెట్టడానికి టైముందా నీకు?" అన్నది అరుంధతి కూరలు తేవాలని, అవసరమని ఆ ఒక్క మాటలో సూచిస్తూ! షికారుగా పగటిపూట నీరెండలో అలా అలా తిరిగిపోతూ సైకిలు తొక్కుతూ వెళ్ళడంలో మజా ఊహిస్తూ "వెళ్ళక తప్పదా?" అన్నాడు కూరల సంచి తీసుకుంటూ.

విలగరా! కూరలు లేకపోతే నాన్న అన్నం తినరు. పప్పు లేకపోతే అన్నయ్య అన్నానికి రాడు. ఇంక మీ అక్కంటావా, దానికి పెరుగు ఉండాలి. అందువల్లే మనకి విస్తట్లో నాలుగు రకాలూ ఉంటేనే కానీ ఆ భోజన కార్యక్రమం పూర్తికాదు.

"సరేలే! డబ్బులివ్వు" అంటూ తల్లి దగ్గర పచ్చకాగితం తీసుకుని రోడ్డెక్కాడు శ్రీపతి.

సైకిలు కొట్టు చలమయ్య అప్పుడే కొట్టు తీసి అలారం ట్యూంచేస్తూ, నోటు బుక్కు రెడీచేసి కస్టమర్స్ కోసం కొట్టు ముందున్న స్టూలు మీద బీడీ తాగుతూ కూర్చోవడం దూరంనుంచి వస్తున్న శ్రీపతి చూపును దాటలేదు. రోజూ కనబడే ఆ కొట్టు ఇవాళ ఎందుకు మరింత ఆకర్షణీయంగా ఉందా అని చూస్తున్న శ్రీపతికి తళతళలాడుతున్న రాజకుమారుడి రీతిలో పాత సైకిళ్ల మధ్య వెలిగిపోతున్న క్రొత్త రాలీ సైకిలు కనపడింది.

"టైము ఎనిమిదీ పదిహేను వేసుకోండి!" అంటూ "క్రొత్త సైకిలు ఎక్కడ కొన్నారు!" అని కుతూహలంగా అడిగాడు శ్రీపతి.

మొన్ననే బెజవాడ వెళ్ళి, బండికొన్నాను. ఆరువందలైంది అసలు ఆ కంపెనీ... ఆ మేనేజరు హోదా... ఆ మర్యాదా చలమయ్య తన్మయత్వంలో చెప్పుకుపోతుంటే ఆ కొత్త బండి తీసుకుని తూనీగలా వెళ్ళిపోయాడు శ్రీపతి.

ప్రశాంత వాతావరణం, కొత్త సైకిలు మీద ప్రయాణం చేసినట్లు తన కొచ్చిన కల నిజం కావడం, నిండుగా కనపడుతున్న కూరగాయల మార్కెట్టూ, చవక బాబూ అంటూ మార్కెట్టు మధ్యలో ఉన్న బేరర్లూ శ్రీపతిని వాస్తవంలోకి ఉత్సాహంగా తీసుకొచ్చాయి.

నిండుగా ఉన్న కూరగాయల సంచీ తీసుకుని సైకిలు స్టాండు మధ్య నుంచీ కొత్త సైకిలు తీస్తున్న శ్రీపతికి ఇది నా స్వంతమైతే అనే భావం మెరుపులా మెరిసింది. అందువల్ల సాలోచనగా పరికించాడు శ్రీపతి. తన మిత్ర బృందంలో ఎవరికీ ఇలాంటి సైకిలు లేదు. రంగు నలుపని పేరే కానీ ఎంత ముద్దుగా ఉంది సైకిలు! కుషను సీట్లూ, సంగీతం వినిపించే సైకిలు బెల్సూ, స్టీలు కెరేజి, సైకిలు మధ్య వేలాడుతున్న ప్లాస్టిక్ పూలూ ఇవన్నీ అదనపు ప్రత్యేకతలుగా కనపడ్డాయి శ్రీపతి కళ్లకు. మనోవేదిలో తాను కొనబోయే సైకిలు గురించి తీపి ఆలోచనలతో కొట్టుదాటి


వెళ్ళిపోతున్న శ్రీపతి బాబుగారూ! అనె చలమయ్య పిలుపుకి ఈ లోకంలోకి వచ్చాడు.

"ఏలా ఉందండీ సైకిలు?" ఆతృతతో అడిగాడు చలమయ్య.

"చాలా బావుందండీ! చాలా హాయిగా ఉంది వెళ్ళంటే..." శ్రీపతి చలమయ్యకి చెప్పి కూరల సంచీ చేతికి తీసుకుని ఇంటి కేసి వెళ్ళాడు.

విప్పటికన్నా తొందరగా వచ్చిన కొడుకు


# బ్రిటానియా పాల బిస్కట్



## పెరిగే పాపాయిలకు రుచివంతమైన తోడు!

రుచికరమైన, పుష్టికరమైన

బ్రిటానియా

మిల్క్ బికీస్




లింటాస్–BBC-MB-3-203 TL

చేతిలో కూరల సంచీ తీసుకుంటూ "ఈ పూటకి ఏం చెయ్యమంటావ్ ?" అన్నది అరుంధతి. మనసంతా ఎక్కివచ్చిన సైకిలు మీద ఉండడంతో బెండకాయలు అని చెప్ప బోయి దొండ కాయలు చెయ్యి అన్నాడు.

భోజనాలు చేస్తుంటే సైకిలు విషయం అందరికీ చెప్పవచ్చు అనుకుంటూ గబగబా స్నానం పూర్తిచేసి కంచం ముందుకొచ్చాడు శ్రీపతి.

"అన్నయ్యా! రాలీ మంచిదా? బి ఎస్ ఏ. మంచిదా?" అని అడిగాడు సైకిలు ప్రస్తావన తెస్తూ.

"జాగ్రత్తగా వాడుకోవాలి కానీ ఏ కంపెనీ అయినా ఫరవాలేదు." అన్నాడు అగ్రజుడు. నా సైకిలుకి ఒక ఓటు అనుకుంటూ "అక్కా! ప్రతి చిన్నా పెద్ద పనికి అద్దె సైకిలు తీసుకోవడం వేస్టు కదూ!" అన్నాడు.

"నాన్నగారు ఎలాగూ నీకు సైకిలు కొని పెడతానన్నారుగా ! నీ రిజల్ట్సొచ్చాక కొనుక్కో!" అన్నది అక్క. అక్కవోటు నాన్నగారి వోటు కూడా వచ్చాయ్ అనుకుంటూ "అమ్మా! సైకిలుంటే ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడికి పడితే అక్కడికి వెళ్ళచ్చు కదూ!" ఆశలన్నీ కళ్ళల్లో నింపుకుని అడిగాడు తల్లిని.

"సైకిళ్ళు, స్కూటర్లు అంటూ మీరు కానీ మా వాళ్ళల్లో ఎవ్వరూ ఎక్కడికి ఏదీ ఎక్కేవారు కాదు. సైకిళ్లంటూ ఉన్నాక ప్రమాదాలు అవీ..." అంటూ తన ఆశల మీద చన్నీళ్ళు చల్లే తల్లి వైపు మవ్వేప్పుడూ, ఇంతే అన్నట్టు చూసి "ఉహూ!" అంటూ ఒకసారి మూలిగి వెళ్ళిపోయాడు.

సాయంత్రం ఆఫీసునుంచి హుషారుగా వచ్చిన రామారావు "పిల్లలేరీ!" అన్నాడు భార్యనుద్దేశించి.

"చిన్నాడు పార్కుకెళ్ళాడు. శ్రీపతి ఫ్రెండ్స్ ఎవరో వస్తే అట్నా వెళ్ళాడు. ఆడపిల్లలు ఇద్దరూ సినిమాకి వెళ్ళారు" అంటూ పిల్లల వివరాలుచెప్పింది అరుంధతి.

చల్లగాలికి సేదదీరతున్న భర్త దగ్గరికి కాఫీ కప్పుతో వచ్చిన అరుంధతితో,

"పిల్లలు పెరుగుతున్నారు కదూ!" అన్నాడు.

"ఆ! పిల్లలూ వాళ్ళతో పాటు వాళ్ళ కోరికలూ!" అన్నది అరుంధతి పొద్దున్న కొడుకు అన్న మాటలు దృష్టిలో పెట్టుకుని.

"అలాంటివన్నీ సహజమే! అడగకుండానే సైకిలుకొని పెడతానని శ్రీతో అన్నానుకదా! అలా కొని పెట్టడం వాళ్ళని ప్రోత్సాహించినట్టుంటుంది" అన్నాడు రామారావు.

"ఇక మీ ఇష్టం. కొనేది మీరు కొనిపించుకునేది వాడు. మధ్యలో నేను..."

"ఎవర్నంటావే అంతేనా? బెటర్‌హాఫ్ అంటే"......

"మీ వివరణలు భోజనాల దగ్గరచెపుదురు గాని" అంటూ వంటింట్లోకి వెళ్ళింది అరుంధతి.

భోజనాల దగ్గర పిల్లలచేత ఊళ్ళో విశేషాలు చెప్పించుకున్నాక "పెద్దబాబూ! రేపు కాశీశం గారింటికి వెళ్ళి వాళ్ళ అబ్బాయి దగ్గర ఉన్న సైకిలు చూడండి! మీకునచ్చితేచూద్దాం!" అన్నాడు రామారావు.

పైవారమే దీపావళి సంచిక

## క్రొత్త సీరియల్

## సుదూర తీరాలు

**పాటిబండ్ల విజయలక్ష్మి**

"ఆ పాత డొక్కులు వద్దు బాబూ! రెండొందలు ఎక్కువైనా క్రొత్తదే సుఖం" ఏవీ తెలియని అక్క ఉవాచ.

"అదేమంత మరీపాతది కాదు. ఒక ఆర్నెల్ల క్రితమే వాళ్ళబ్బాయి కొన్నాడు" అన్నాడు పెదబాబు.

"ఎంత ఆర్నెల్లయినా పాతది పాతదే!" తన విముఖత చూపించాడు శ్రీపతి.

మర్నాడు ఏమనుకున్నాడో ఏమో! అన్నగారివెంట వెళ్ళాడు శ్రీపతి. 'ముదురాకు పచ్చరంగుతో, స్టీలుకేరేజీతో ఉన్న సైకిలు రెండొందలేట' అన్న అన్నగారిమాట వినగానే తెమ్మనుకున్నాడు, ఆ సైకిలుని ఇంటికి మౌనంగా.

'చిన్న చిన్న రిపేర్లు చేయించుకో!' అనే నాన్నగారి మాటతో చలమయ్య షాపుకి నడిపించి, బ్రేకులు సరిచేయించి, సంగీతం వినిపించే సైకిలు బెల్లు ఎంతవుతుందో కనుక్కున్నాడు శ్రీపతి. నలభై రూపాయలు అన్న చలమయ్య మాటకి ఈ పాత మోహానికి అదొక్కటే తక్కువ అనుకుంటూ ఇంటికి వచ్చాడు శ్రీపతి.

నాలుగు రోజులు గడిచేసరికి సెకండు హాండు సైకిలు నేను కొన్నది అనే భావం పోయి కనపడ్డ స్నేహితులందరికీ, కొత్త గర్వంగానే చూపించాడు కొత్తగా తెరిచిన కాలేజీ మోజుల్లో సైకిలు మోజు మరిచి పోయాడు శ్రీపతి. తనని నిర్లక్ష్యంగా చూస్తున్న శ్రీపతిమీద కోప మొచ్చినట్టుంది సైకిలుకి. కాలేజీకెళ్ళి వస్తుంటే గాలి పోయిన శబ్దానికి పంచరు పడ్డదో, వాలు ట్యూబు పోయిందో అర్థంకాక తికమక పడ్డాడు శ్రీపతి. ముందు చక్రం కదలక పోవడంతో ఆ సైకిలు భారాన్ని కూడా మోసుకుని సైకిలషాపు కెళ్ళాడు శ్రీపతి. తన పాకెట్ మనీ అంతా సైకిలు రిపేర్లకి ఇవ్వాల్సొచ్చేసరికి శ్రీపతికి ఉక్రోషం వచ్చేది, పాతది కొనేటప్పుడు ఒప్పుకున్న తన మీద, కొని పెట్టిన నాన్నగారి మీద. నిరుత్సాహంతో చాలా సార్లు "ఇదే అద్దెదైతే ఇలాంటి బాధలుండవు" అని అనుకున్నాడు. సైకిలు మాత్రం స్నేహితులముందు ముందు చూపు లేకుండా సైకిలుని పొగిడి వాళ్ళ భారం కూడా సైకిలుమీద మోయమన్నాడు.

"అరుంధతీ! శ్రీపతి సైకిలు నేను వేసుకెళ్ళనా?" తమాషాగా అడిగాడు రామారావు.

"ఇంకేం! ఆ కోరికకూడా తీర్చుకోండి మరి" అంటూ భర్తను పంపిన అరుంధతి ఐదు నిమిషాల్లో వెనక్కొచ్చిన భర్తని ఏమిటన్నట్టు చూసింది. "ఇటువంటివి పిల్లలు తప్ప నాలాంటివాళ్ళు వాడలేరే" అంటూ తన బైక్ వేసుకుని వెళ్ళాడు రామారావు.

కాల చక్రం తిరుగున ఆరునెలలు గడిచే సరికి సైకిలు అలంకారపు సామాగ్రి పోగొట్టుకుని వగ్గ సుందరిలా గోడకి ఓ మూల ఒదిగింది

"ఆ రెండు చక్రాలూ ఇంకో రెండు రోజులు చూసి పాత్యాలో పెడతాను" విసుగుతో అనే అమ్మ మాటలకి చిన్న

పుచ్చుకునేవాడు శ్రీపతి.


పిల్లల అజాగ్రత్త మీద అరగంట ఉపన్యాసం ఇచ్చి "ఇలా అయితే మళ్ళీ నీకు నేను సైకిలు కొనిపెట్టేది లేదు" అంటూ "ఈ సైకిలు మీద ఒక వందరూపాయలు


## ఓ సైకిలు కథ

వచ్చే మార్గం చూడండి! తరువాత మిగిలిన డబ్బు వేసి క్రొత్తది కొనుక్కుందువుగాని" అన్నారు రామారావుగారు. అప్పుడే రాలీ సైకిలు ఎక్కినంత ఉత్సాహంగా "థాంక్యూ డాడీ! థాంక్యూ వెరీమచ్" అంటూ చలమయ్య కొట్టు కేసి నడిపించాడు ఆ పాత రెండు చక్రాలు మాత్రమే ఉన్న సైకిలుని శ్రీపతి.


దీని తెలుపుచేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి:

# సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు




ప్రతిసారీ క్రమం తప్పకుండా సూపర్ రిన్ వాడి మీ బట్టలు మరింత తెల్లగా ఎలా అవుతాయో చూడండి. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే ఎంతో తెల్లగా ఉతుకుతుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో ఉంది ఉత్తమమైన తెలుపుచేసే శక్తి. దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి.




## మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే మరింత తెలుపు చేసే శక్తి

హిందూస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన.

లింటాస్—RIN. 38-203 TL (RR)